# 8

# కల్తీచేయబడిన బంగారు!

## (4:1-12)

ప్రేక్షకులపై విమానాన్ని తల క్రిందులుగా నడుపుతూ జెట్‌ఫైటర్ విమానపు పైలెట్ వచ్చాడు. అలా తలక్రిందులుగా అతడు వందసార్లు ప్రేక్షకులను అలరించుతూ నడిపించియుంటాడు. దాన్ని క్రిందికి దింపుతూ తీసికొని వెళ్లుతూ ఆ విమానంతో ఆట్లాడినట్టు చేశాడు. ఏదియెలాగున్నా, ఈసారి మాత్రం, తప్పు మార్గంలో వెళ్లి, ప్రేక్షకుల గుంపు మధ్య (ప్లేన్) విమానం క్రాష్ అయింది. తల్లక్రిందులుగా ఎగిరేవారికి పైన క్రిందుగాను, క్రింద పైగాను ఉంటుంది. జ్ఞానేంద్రియముల దిక్చూపును జ్ఞానమును కోల్పోయే స్థితిని అది కలిగిస్తుంది. అతి వేగములో భూమ్యాకర్షణ శక్తి ఉండదు గనుక, తలక్రిందులుగా ఎగిరినా, క్రిందికి మీదికి ఎగిరినట్టే ఉంటుంది. తక్కువ ఎత్తులో పైలెట్స్ జ్ఞానేంద్రియముల నిర్వాహకత్వాన్ని రెప్పపాటంతసేపు కోల్పోయినట్టయితే, ఆ తప్పును దిద్దుకోగల సమయమతనికి ఉండదు.

అలాటిదొకటి యూదా దేశపు ఏలికలకు, యాజకులకు, ప్రవక్తలకు సంభవించింది. వారికి నైతికమైన నిర్వాహకత్వపు భావన లేకపోయింది. ఆత్మ సంబంధమైన దృష్టినుండి చూస్తే, "ఏ వైపు పైకి ఉండాలో" వారికి తెలియకపోయింది.

> బంగారము ఎట్లు మందగిలినది, మేలిమి బంగారము ఎట్లు మార్చబడినది? ప్రతి వీధి మొగను ప్రతిష్ఠితమైన రాళ్లు పారవేయబడియున్నవి. మేలిమి బంగారముతో పోల్చదగిన సీయోను ప్రియ కుమారులు, ఎట్లు కుమ్మరి చేసిన మంటికుండలుగా ఎంచబడుచున్నారు? నక్కలైనను చన్నిచ్చి తమ పిల్లలకు పాలిచ్చును. నా జనుల కుమారి యెడారిలోని ఉష్ట్ర పక్షులవలె క్రూరురాలాయెను. దప్పిచేత చంటిపిల్ల నాలుక వాని అంగిటికి అంటుకొనును. పసిపిల్లలు అన్నమడుగుదురు ఎవడును వారికి పెట్టడు. సుకుమార భోజనము చేయువారు దిక్కులేక వీధులలో పడియున్నారు. రక్తవర్ణ వస్త్రములు తొడిగి పెంచబడినవారు పెంట కుప్పలను కౌగిలించుకొనెదరు. నా జనుల కుమారి చేసిన దోషము సొదొమ పాపముకంటె అధికము. ఎవరును దానిమీద చెయ్యి వేయకుండనే నిమిషములో ఆ పట్టణము పాడుచేయబడెను. దాని ఘనులు హిమముకన్న శుద్ధమైనవారు. వారు పాలకంటె తెల్లనివారు, వారి శరీరములు పగడములకంటె ఎఱ్ఱనివి, వారి దేహకాంతి నీలమువంటిది. అట్టివారి ఆకారము బొగ్గుకంటె నలుపాయెను. వారిని వీధులలో చూచువారు వారిని గురుతు పట్టజాలరు. వారి చర్మము వారి యెముకలకు అంటుకొనియున్నది అది యెండి కఱ్ఱవంటిదాయెను. క్షామహతులు భూఫలములు లేక పొడువబడి క్షీణించిపోయెదరు. ఖడ్గహతులు క్షామ హతులకన్న భాగ్యవంతులు. వాత్సల్యముగల స్త్రీల చేతులు తాము కనిన పిల్లలను వండుకొనెను. నా జనుల కుమారికి వచ్చిన నాశనములో వారి బిడ్డలు వారికి ఆహార మైరి. యెహోవా తన ఉగ్రతను నెరవేర్చి తన కోపాగ్నిని కుమ్మరించెను. సీయోనులో ఆయన అగ్ని రాజబెట్టెను అది దాని పునాదులను కాల్చివేసెను. బాధించు వాడుగాని

విరోధిగాని యెరూషలేము గవునులలోనికి వచ్చునని భూరాజుల కైనను లోకనివాసు లందరిలో మరి ఎవరికైనను తోచియుండలేదు (విలాపవాక్యములు 4:1–12).

ఇశ్రాయేలు యొక్క ఆరంభ దినాల్లో, శీలం పసిడిగా ఉండేది. శీలముగల మనుష్యులు దేశానికి లేక జాతికి ఆభరణములవంటివారు. దైవికమైన శీలం అంత ప్రాముఖ్యమైనదిగా ఉండనప్పుడు, యూదాయు, యెరూషలేమును దిగజారారు. ప్రజలు లోకంలో వృద్ధి దిశగా వెళ్లుతున్నారని అనుకొనుచున్నారు. వారు బహు తారుమారులో ఉన్నారు, ఎందుకంటె వారు జీవితాన్ని వెనుక అద్దంలోనుండి చూస్తున్నట్టున్నారు. కుడిది యెడమ, ఎడమది కుడిలా అనిపిస్తుంది. పూర్తిగా జనులు భ్రమలో నిలిచియున్నట్టున్నారు. మేలు కీడుగాను కీడు మేలుగాను వారు ఆలోచిస్తున్నారు. దైవ సంబంధమైన శీలము వారు కోరిన నిధులను ప్రసాదించలేకపోయింది. ఘనత, ప్రాముఖ్యత, అధికారము వారి ఆభరణములయ్యాయి. పదార్థ సంబంధమైన ధనం అనే దృష్టిలో వారు విలువలను లెక్కకట్టుతున్నారు. యూదయ సమాజంలోని శ్రేష్ఠులైన యువకులు నిర్వాహకత్వపు భావాన్ని కోల్పోయారు.

ఒక దేశము ఆత్మ సంబంధమైన, నైతికమైన మార్గాన్ని విడిచినప్పుడు ఏమి సంభవిస్తుంది?

## వారి ధననిధి చెత్తగా మారిపోయింది (4:1, 2)

యూదావారి బంగారము ఎలా పాడైపోయిందో గమనించు (1 వ.) పరిస్థితి నమ్మశక్యము కాకుండా ఉంది, ఎందుకంటె బంగారము కళంకం కాదు! వారి బంగారము నిజమైనది కాదు. అపార్థం చేసుకున్న విలువలు వారికి ఉన్నాయి. ప్రశస్తమైన బంగారంలా కనిపించేదంతా ప్రశస్తం కాదు.

సాతాను "భ్రమపరచే కళాకారుడు!" మోసగాడు! పనికిరాని వస్తువులను ఎంతో గొప్ప వెలకు వాడు అమ్ముతూ ఉంటాడు. "ఒక వ్యక్తి యొక్క చెత్త మరొక వ్యక్తి యొక్క ధనము" అని ఒక మార్కెట్టు ప్రవేశంలో బోర్డు పెట్టబడియుంది. అది సాతాను యొక్క మోటో (ఉద్దేశం). తన చెత్త అమూల్యమైన ధన నిధియై ఉన్నట్టు ఏదో ఒక విధంగా వాడు లోకాన్ని నమ్మించగలుగుతున్నాడు.

యూదావారి ఆభరణములు ఏమీ కానివైయున్నట్టు వీధులలో పారవేయబడి కాళ్లక్రింద త్రొక్కబడుతున్నాయి. ఆపద ఒకని విలువల భావాన్ని మార్చివేస్తుంది. ఆభరణములు ఏమి లేనివైనట్టు మారిపోయాయి. వాటిని తీసికొనునంత విలువ లేనివిగా అవి చూడ బడ్డాయి, ఎందుకంటె అవి కడుపును నింపలేవు. ఏమి ఘనమైనవని దాచబడ్డాయో అవి యిప్పుడు ప్రాధాన్యత లేనివిగా కన్పించాయి. ఇంటివెనుక పనికిరానివన్నట్టు ఒకప్పుడు పారవేయబడినవి అంతలో విలువైనవిగా గోచరించనారంభించాయి.

సీయోనులో ఒకప్పుడు ప్రశస్తమైనవారుగా ఎంచబడిన పిల్లలు, నిజ బంగారుకంటె అధికముగా తూగినవారు, కుండలు చేయువాని చేతుల్లోని మంటి ముద్దలతో సాటికాకున్నారు (2 వ.)! వారు కృత్రిమమైనట్టుగాను, విలువలు దిగజారిన మనుష్యులు

గాను ఉన్నవారు. ప్రజల మధ్య గౌరవించబడ్డారు. సరిగా జీవించడానికి యిష్టపడనివారు ఆదర్శ ప్రాయులన్నట్టు ప్రదర్శించుకొంటూ, తాము బాగుగానే జీవిస్తున్నట్టు ప్రజలు వారిని చూడాలని కోరారు. వారికి వాస్తవంకంటె కన్పించేదే ప్రాముఖ్యమయ్యింది. ఏదియెలాగున్నా సమయము, పరిస్థితులు వారి నిజ స్థితిని బయలుపరచాయి. వారు బంగారమే కాదు. నిజమైన బంగారము చెడిపోదు. వారు కేవలం బంగారంలా మెరిసే తగరమైయున్నారు.

## చావక బ్రదకడానికి దయ మార్గాన్ని చూపింది (4:3, 4, 10)

యూదా అంతటిలో, పిల్లలకు చూపిన దయ వ్యక్తులు చావక బ్రదకడానికి దోహదం చేసింది. నక్కలైన తమ పిల్లలకు పాలిస్తాయి అయితే తల్లులకు తమ పిల్లలపై అంత దయకూడ లేకుండాపోయింది (3 వ.). నక్కలు, కుక్కలవంటి జంతువులు, దేశంలోని వేస్టు మీద అవి బ్రదుకుతాయి. అవి మలినాన్ని తినే, అపవిత్రమైన జంతువులై, యూదా సమాజంచేత తృణీకరింపబడేవి – అయితే పట్టణం పట్టబడినప్పుడు యెరూషలేము కుమార్తెలు తమ పిల్లల విషయమై చూపిన శ్రద్ధ, నక్కలు తమ పిల్లలవైపు కనుపరచే శ్రద్ధకంటే హీనంగా మారిపోయింది. ఆహారము లేనందున యూదా స్త్రీలు తమ పిల్లలను వారి ఆకలి బాధకు విడిచిపెట్టిరా? లేక వారి దృష్టి తాము బ్రదకాలనే దానివైపునకే మళ్ళించారా? ఆ రెండు రకాలైన పరిస్థితులు కూడ ఉండియుండవచ్చు. అయితే వారి దయ, భౌతికమైన తమ ఆకలికి మార్గాన్ని తెరిచినట్టు 10వ వచనం అంటుంది. అంటే, దయకు పేరుపొందిన స్త్రీలు, చావక బ్రతికియుండునట్లు తమ సొంత పిల్లలను వండుకొని తిన్నారు. ఇబ్బందులు ప్రజల స్వభావాన్ని బయటికి తెస్తాయి.

ఆకలి బాధవలన పిల్లలు అప్పటికి చనిపోయి ఉండవచ్చు లేక ఎలాగో ఆకలితో చావబోతున్నారు గనుక వారీపని చేసియుండవచ్చునని మనం వాదించవచ్చు. ఆహారము నీళ్లు లేనందున ఆ పిల్లల నోళ్లు ఎండి, వారి నాలుకలు వారి అంగిటికి అంటుకొన్నాయి (4 వ.). అయినా, యెడారిలోని నిప్పుకోళ్లు క్రూరముగా ఉన్నట్టు ఉన్నారని 3వ వచనం అంటుంది. చంటిపిల్లలు అన్నమడుగగా ఎవడును వారిని లక్ష్యపెట్టడు.

నిప్పుకోళ్లు అరేబియా ఎడారిలోను, మృత సముద్రపు చివరి దరిని నివసిస్తాయి. మండుతున్న యిసుక మీద అవి వాటి గుడ్లను పెడతాయి. కొన్ని పక్షులు ఒకే గూటిలో గుడ్లుపెట్టే వాడుక కలిగియుంటాయి, ఒకటికంటె ఎక్కువ పక్షులు ఆ గూడును ఒకే సారి వాడుకోవాలనుకుంటే, ముందు అందులో ప్రవేశించినది తన గుడ్లు అందులో పెట్టుతుండగా, తక్కినవి తమ గుడ్లను ఆ ప్రక్కనున్న యిసుకలో పెడతాయి. రెండు మూడు డజన్ల గుడ్లు తెగకు సంబంధించిన గూటిలో, తన గుడ్లు ఏవో పెట్టినదానికి తెలియడం అసాధ్యం. గనుక, అది తన గుడ్లను పెట్టి వెళ్లిపోతుంది. ఆడ పక్షి గుడ్లు పెట్టి వెళ్లితే, మగపక్షి గుడ్లను, పిల్లలను కనిపెట్టుకొనియుంటుంది. నిప్పుకోడి తల్లిగా తన పిల్లలను లక్ష్యపెట్టదు అనేది ప్రసిద్ధి చెందింది.[1] ఈ క్లిష్ట సమయంలో, యెరూషలేములో ఉన్న తల్లులు నిప్పుకోడికి సాటిగా పోల్చబడ్డారు.

తమ పిల్లల ఆత్మ సంబంధమైన నైతికమైన అభివృద్ధిని విలువైనదిగా ఎంచడానికి

బదులు కృత్రిమమైన ఆర్థిక స్థితివలన పురికొల్పబడిన అంతస్థును మెయిన్‌టెయిన్ చేయడానికి జరిగిన దేశ ప్రజల దృశ్యం పై చెప్పబడిన దృశ్యానికి ఎంతో ఎక్కువ వ్యత్యా సమయమయ్యింది కాదు. వ్యక్తిగతమై సాధన లేక భౌతికమైన ఆస్తి అనే బలిపీఠం మీద చిన్న పిల్లలు బలిచేయబడుతున్నారు. స్వార్థపరులైన తలిదండ్రులు తమ సొంత వాంఛలను తీర్చుకోవాలనే దిశగా పయనించేటప్పుడు, బిడ్డలు బలియౌతారు. వారు రోడ్లమీదైనా తిరుగవలసి వస్తుంది లేదా ఒంటరిగా యింటనైనా ఉండవలసి వస్తుంది. వారు తమ జీవితమువలన అటు సామాన్యులనుండి గాని లేక పబ్లిక్ స్కూలు విధానంనుండిగాని లేక యిటు మీడియా (వార్తా ప్రత్రికలు లేక టి. వి. వగైరాలు) నుండిగాని పొందవలసి యుంటుంది. దేవుని విలువల విధానం నేర్చుకునే అవకాశం వారికి లేనందున, వారు ఏది తప్పో, ఒప్పో, లేక మంచిదో చెడ్డదో తమకు తామే నిర్ణయించుకోవలసియుంటుంది. ప్రవర్తనకు పరిపూర్ణమైన ప్రమాణం ఏ విధంగాను ఫలించలేదు గనుక ఆత్మ సంబంధ మైనదియు నైతికమైనదియునైన దుస్థితిలోనికి వచ్చే అవకాశముంది.

## ధనవంతులు పేదలయ్యారు (4:5)

బహు శ్రేష్ఠమయిన పరిస్థితులలో పెంచబడినవారు, బహు నాణ్యమైన వస్త్రాలను ధరించుకున్నవారు, మంచి భోజన పానాదులతో సుఖించినవారు యిప్పుడు దరిద్రులై వీధులలో తిరుగుతున్నారు (5 వ.). మిగిలిపోయినవారి ఆహార పదార్థాలను పనికి మాలిన వారి వస్తువులను పడవేసిన స్థలాలు నేడు వారి భోజనపు బల్లలుగా మారిపోయాయి.

రక్తవర్ణ[2] వస్త్రములు తొడిగి పెంచబడిన ఆ యూదా జనంలోని ధనిక వర్గం, పెంటకుప్పలను కౌగలించుకునే భిక్షగాళ్లుగా చేయబడ్డారు. వారి రాజవస్త్రాలు వారికి పనికిరాకుండపోయాయి, ఏమి కావాలని కోరుకున్నా దాన్ని కొనగలవారు వారి డబ్బుతో కొనేవి లేనందున వారు బహుగా బాధింపబడ్డారు. డబ్బు తప్పుడు భద్రతాభావాన్ని యిస్తుంది. ధనము కావాలని కోరబడుతుంది ఎందుకంటె మోసకరమైన శాంతి భద్రతలను అది వాగ్దానం చేస్తుంది. మనకు అవసరమయ్యిందేదో అది తప్పు స్థలాలలో మనం వెదుకుతాం. అది విరిగిపోయి దాని ముక్కలు చేతిలో గుచ్చుకునే కర్రల (రెల్లుల) వంటివాటి మీద మనం ఒరుగుతూ ఉంటాం (యెషయా 36:6). మనకు కావలసిన శాంతి భద్రతలను దేవుడు మాత్రమే ప్రసాదించగలడని మనము గుర్తించవలసి ఉంది.

## పర్యవసానాలు జాగుచేస్తు తిరుగుతాయి (4:6, 9)

యూదా యొక్కయు, యెరూషలేము యొక్కయు పాపాలను సొదొమ పాపముతో యిర్మీయా పోల్చాడు (6 వ). వారి పాపము సొదొమ, గొమొఱ్ఱా పాపము కంటెను భయంకరమైనదని అతడు తీర్మానించాడు. ఆ పట్టణాలు తక్షణమే, హెచ్చరిక లేకయే లయము చేయబడినట్టు, వారి విపత్తును గూర్చి నిరాశతో తమ చేతులను నలుపుకునే అవకాశం కూడ ఆ జనులకు లేకుండినట్టు అవి కూలిపోయాయి. కాని యూదాయొక్క

నాశనం వాటికంటె మేలైనదే, ఎందుకంటె అది దినాలు, వారాలు, నెలలు, జాగుచేస్తునే జరిగింది. కొందరు ప్రజలైతే ఆకలితోను దప్పికతోను దినాలుగా బాధపడుతూ చచ్చారు. కత్తితో వెంటనే తుంచి వేయబడడం ఆకలి బాధతో కృషించి చచ్చేదానికంటె ఉత్తమం (9 వ.). ఏదియెలాగున్నా, వారు దేవుని ఎలా దుఃఖపరచారో నేర్చుకొనునట్లు సొదొమలో చావక బ్రతికినవారు ఎవరేలేరు. యెరూషలేములో జాగుచేస్తూ వచ్చిన బాధలవలన చావక మిగిలినవారు దేవుని వైపుకు తిరుగునట్లు విలువైన గొప్ప పాఠాలు నేర్చుకునే అవకాశం పొందారు.

మన ఆకలి (అభిలాషలు) కోరిన సమస్తాన్ని తీర్చుకొంటూ విలాసాల్లో జీవించునట్లు దేవుడు మనలను సృజింపలేదు. మనం ఆయన స్వరూపమందు చేయబడ్డాం; మనం ఆయన స్వభావం యొక్క పొడిగింపులమైయున్నాం. తనతో నడువవలెనని, మనమాయనను ఎరగాలని, ఆయనవలె ఉండునట్లు మనం మారాలని ఆయన మనలను కోరుకుంటాడు. మనయందు ఆయన ప్రసన్నత నిలుచునట్లు మనలను నిర్మించాడు. మనమాయనను మరచి తప్పిపోయినప్పుడు, తిరిగి రావడం కరుకుగాను కఠినంగాను కన్పిస్తుంది – అయితే కనీసం దేవుని వద్దకు మరలివచ్చే మార్గముంది. వెంటనుండి జాగుచేస్తున్న బాధాకరమగు పాప ఫలితాలు దేవుని వద్దకు తిరిగివచ్చేలా సహాయపడతాయి. తన వాక్యమందు దేవుడు నేర్పించే పాఠాలను ఆలకించు. యూదా వెంట జాగుచేస్తూ వచ్చిన పర్యవసానాల ద్వారా ఆయన మనకు ఏమి చెప్పుతున్నాడు?

## ప్రసిద్ధిచెందినవారు గుర్తింపులేకుండ పోయారు (4:7, 8)

పేరు ప్రఖ్యాతులకు విలువ యిచ్చేవారికి పేరు వారి ముఖపు గుర్తింపు ప్రాముఖ్యమై యుంటాయి. రాజు గృహంవారు, యాజకులు, అధిపతులు ఆయన ప్రజలకు దేవుని ప్రతినిధులుగా ఉండేవారు. ఆయన పక్షంగా ప్రజలకు పరిచర్య చేయడానికి వారు ప్రతిష్ఠింపబడినవారు. తన స్థానాలకు తగినవారుగా కన్పించడానికి వారు తమ్మును తాము చక్కగా పోషించుకునేవారు. “దాని ఘనులు హిమముకన్న శుద్ధమైనవారు వారు పాలకంటె తెల్లనివారు. వారి శరీరములు పగడములకంటె ఎఱ్ఱనివి, వారి దేహకాంతి నీలమువంటిది” (7 వ). వారు తమ ఆరోగ్యాన్ని బలాన్ని బాగా కాపాడుకునేవారు. వారు సమాజంలో ప్రతి ఒక్కరి గుర్తింపు పొంది బహు చక్కగా కనబడేవారు.

వారిని 8వ వచనంలో చూడు. అట్టివారి ఆకారము బొగ్గుకంటె నలుపాయెను, వారి చర్మం నలుపయ్యింది. వారికి త్రాగను చాలినన్ని నీళ్లులేవు. స్నానం చేయడానికి ఎవరూ తెగించరు. వారి చర్మం ఎంతగా ఎండిపోయిందంటే, అది బీటలుబారి, ఆకలిచేతను ఏమియు లేకుండ చేయబడుటచేతను కృషించినదై వారు వీధులలో కనబడినప్పుడు పోల్చడానికి వీలులేనంతగా మారిపోయారు. యిక సుకుమారంగా కన్పించడం ఏ మాత్రం ప్రాముఖ్యం కాకుండాపోయింది. చూపులలో ప్రసిద్ధిచెందిన వారికిని కడు బీదలకును తేడా ఏమాత్రమును కన్పించదాయెను. విపత్తు మనుష్యులందరిని సమానం చేసింది.

## నమ్మశక్యముకానిది నిజమయ్యింది (4:11, 12)

శత్రువు యెరూషలేములో ప్రవేశించి దాని ప్రజలను ఎలా చెరపట్టుకొనిపోగలదు? ఒకప్పుడు దేవుని నామాన్ని ఘనపరచిన ఆయన పట్టణమది! ఆయన హస్తము ఆ పట్టణం మీద ఉండింది. ఆయన ప్రసన్నత యెరూషలేములో ఎక్కడ చూచినా గోచరమయ్యేది, ఆయన ఆలయము వారి మధ్యనుంది. రాజులును భూజనులును దాని నమ్మలేకపోయేవారు. అయినా, ఒకప్పుడు శక్తివంతమైన, గౌరవప్రదమైన యెహోవా నామమునకు అగ్రస్థానమై వర్ధిల్లిన ఆ పట్టణం పునాదులవరకు సమ్మూలన ధ్వంసం చేయబడింది (11, 12 వచనాలు).

ఇతర దేవతలు మహోన్నతుడైన యెహోవా దేవునికంటె అధికమైనందున గాని, మరొక దేశము యూదాకంటె శ్రేష్ఠమైనదైనందున గాని అలాటి నాశనం సంభవించలేదు. ఎవరి ప్రసన్నత ఆ పట్టణాన్ని అలంకరించిందో ఆ దేవునికి ఆయన ప్రజల అపనమ్మకత్వం విపరీతమైనందున యెరూషలేమునకు అంతటి ఘోరమైన విపత్తు సంభవించింది. తీక్షణమైన ఆయన కోపాగ్ని సీయోనును దహించింది. ఆయన ఉగ్రత సంపూర్ణమయ్యింది.

## సందేశమేమి?

దేవుని ఎన్నడూ తేలికగా ఎంచకు! నీకు యిష్టమైన దానిని జరిగించి ఆయనచే దీవించబడతావని ఎన్నడూ  తలంచకు. ఐశ్వర్యపు మెరుపులతో తలలు త్రిప్పబడుతూ, ప్రకాశమానమైన లైట్లు అనే భోగములతో అవి వెలిగింపనిచ్చినప్పుడు, స్వనాశనాన్ని కలిగించే మార్గాన్ని మనం కోరుకుంటాం. నీతి మార్గంలో నడువలేక శీలము అనే వాటికంటె ఆర్థిక అభ్యుదయం ప్రాముఖ్యమైనదని మనం తలంచినప్పుడు, నిరాశకు మనం ఎదురు నడుస్తున్నాం.

క్రైస్తవులుగా మనం ఎదుర్కొనే కఠినమైన సవాలు ఏమంటె – లోకము మనలో నివసింపనివ్వకుండ మనం లోకంలో జీవించాలి. నాగరికత సువార్తతో సంఘర్షిస్తుంది. లోకమునుండి సంఘము వేరుగా నిలిచిన నాగరికతగలదై ఉండాలి. మన చుట్టునున్న వారితో ఏ భేదములేనట్టు కన్పించుతూ, మనం ప్రకృతి దృశ్యంలోనికి వంచబడ్డామంటే, నాగరికత ప్రభావానికి మనం లోనైనట్టే. లోకంలో మిగిలినవారికంటె సంఘానికి శీలం ప్రాముఖ్యం కానట్టయితే, మన బలశౌర్యము కడకు కూలిపోయినట్టే. లోకంలో ఉన్న విలువల విధానమే క్రైస్తవులు కూడ అనుసరించినట్టయితే, పరిపూర్ణమైన దైవ సత్యాలను నిలిపేవారెవరూ ఉండరు.

లోకాన్ని పెద్ద, నల్లని వృత్తమని ఊహించు, తరువాత సంఘము అందులో ఒక తెల్లటి వృత్తముగా చిత్రించు. సంఘమునకు (చిన్న, తెల్లని వృత్తం) లోకం (పెద్ద, నల్లని వృత్తం) కొరకైన ఉద్దేశమేమీ? తెల్లటి వృత్తం విస్తరించాలా, తగ్గిపోవాలా, లేక అలాగే నిలిచియుండాలా?

మనం వేరుగా ఉండాలి, అయితే కేవలం వేరుగా ఉండడానికి మాత్రమే కాదు. మనం తొలిగి దూరంగా ఉండడం కూడ కూడదు. అయితే, దేవుని ఆనందింపజేయడానికి

తీర్మానంతో కూడిన వినయ స్వభావాన్ని ప్రదర్శించాలి, దాని విషయమై సిగ్గుపడకూడదు, త్రోవతప్పిన వారి విధానాన్ని గాక, మనం ప్రజలను, జనులను ప్రేమించాలి, మరియు మనం నీతి కొరకు నిలవాలి (సామెతలు 23:23; మత్తయి 6:19-21).

సూచనలు

[1]Gene Stratton-Porter, "Ostrich," *International Standard Bible Encyclopedia* , vol. 4, ed. James Orr (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1957), 2204.

[2]"రక్తవర్ణము" రాజుల వస్త్రధారణయైయుంది. షెల్‌ఫిష్‌నుండి (గ్రంథంనుండి) ఫినీకేవారు ఈ రంగును తీసికొనడంలో పరిపూర్ణత పొందారు, పాలవంటి రసం అందులోనుండి వచ్చి గాలికి దాన్ని పెట్టినప్పుడు రక్తవర్ణంగా మారుతుంది. గుడారమును అమర్చడంలో ఈ రక్తవర్ణం ఉపయోగించబడింది (నిర్గమ. 25:4) సొలొమోను దేవాలయంలోను ఉపయోగింపబడింది (2 దినవృ. 2:14; 3:14). (Alfred Ely Day, "Purple," *International Standard Bible Encyclopedia*. vol. 4, ed. James Orr [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1957], 2509).